RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 114 | మే 21 గురువారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 114 | May 21 Thursday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్బీఎం మినహాయింపు

2

# జిల్లాలకు సైతం ఐటీ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ జనసంఘర్షణ :** తెలంగాణలో ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా జిల్లాలకు సైతం విస్తరించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరికొత్త వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై సీఎం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. హైదరాబాద్ వెలుపల నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, విజయవాడ హైవేల వెంట గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ (+జజం), ఐటీ సంస్థలను ఏర్పాటు చేసే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. ద్వితీయ శ్రేణి నగరాలలో ఈ కేంద్రాల స్థాపనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలని, తద్వారా స్థానిక యువతకు అక్కడికక్కడే ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఏకంగా 1,500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ డేటా సిటీ నిర్వహణకు అవసరమయ్యే భారీ నీటి అవసరాల కోసం ప్యూర్ వాటర్‌ను కాకుండా ఎస్టీపీల (ఌూం) ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. అదేవిధంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని,

➤ మిగతా 2వ పేజిలో..

# అసిఫాబాద్ వేదికగా ఇందిరమ్మ ఇండ్లు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జనసంఘర్షణ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి ఆయన సభాస్థలితో పాటు రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, ఏప్రిల్

➤ మిగతా 2వ పేజిలో..

# కులగణనకు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ జనసంఘర్షణ** దేశంలో చేపట్టే జనగణనలో కులాల లెక్కింపునకు (కులగణన) సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కీలక తీర్పు వెలువరించింది. జనగణన నుంచి కులగణనను మినహాయించాలని, దీనిని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను (పిటిషన్లను) అత్యున్నత న్యాయస్థానం పూర్తిగా తిరస్కరించింది.

➤ మిగతా 2వ పేజిలో..

# గ్యాసిఫికేషన్‌తో బొగ్గు వనరులకు అదనపు విలువ

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ జనసంఘర్షణ :** బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు దేశీయ ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు సింగరేణి సంస్థ సిద్ధంగా ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపుతో పాటు తాడిచెర్ల కోల్ బ్లాక్ మైనింగ్ లీజ్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. బొగ్గును కేవలం సాంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో వినియోగించాల్సిన అవసరం ఉందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, కోల్ ఇండియా తరహాలోనే సింగరేణి కూడా ఈ దిశగా ముందడుగు వేసేందుకు తగిన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానాన్ని అందించాలని కేంద్ర మంత్రిని

➤ మిగతా 2వ పేజిలో..

# భారత్ వేదికగా బ్రిక్స్

## సెప్టెంబర్ 12, 13 తేదీల్లో నిర్వహణ




**న్యూఢిల్లీ జనసంఘర్షణ :** భారతదేశ వేదికగా ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ప్రతిష్టాత్మక బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన ఈ అంతర్జాతీయ సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో పాటు చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో జరిగే ఈ సమావేశాలకు పుతిన్ వస్తున్న విషయాన్ని దక్షిణాఫ్రికాలోని రష్యా రాయబార కార్యాలయం ధ్రువీకరించిందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అలాగే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా ఈ సదస్సుకు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ, దీనిపై చైనా ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ జిన్‌పింగ్ భారత్‌కు వస్తే, ఆయన పర్యటనపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొనే అవకాశం ఉంది. గతంలో 2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించిన తర్వాత, 2020లో గాల్వాన్ లోయ ఘర్షణలు, 2022లో తవాంగ్ సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా ఇరు దేశాల మధ్య దౌత్య

➤ మిగతా 2వ పేజిలో..

# తమిళనాడులో నేడు మంత్రివర్గ విస్తరణ



**చెన్నై గరుడధాత్రి:** తమిళనాడు రాజకీయాల్లో ఒక అరుదైన చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలో భాగస్వామ్యం కానుంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం గురువారం చేపట్టబోయే కేబినెట్ విస్తరణలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి. విశ్వనాథన్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా అధికారికంగా వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతోనే ఈ నిర్ణయం జరిగిందని, తమ పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరూ ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని క్యాబినెట్‌లో చేరడం చారిత్రాత్మక సందర్భమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములవుతున్న ఎమ్మెల్యేలకు అభినందనలు తెలుపుతూ, తమిళనాడు ప్రజల ఆశలను నెరవేరుస్తూ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశించిన ప్రజానుకూల సంక్షేమ విజన్‌ను వారు సాకారం చేస్తారని ఆకాంక్షించారు.

➤ మిగతా 2వ పేజిలో..

# జిల్లాలకు సైతం ఐటీ

**మొదటిపేజీ తరువాయి..** వీటికి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయడంతో పాటు ప్రపంచ స్థాయి సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన 'టీ-ఫైబర్' పూర్తికి సీఎం మూడు నెలల డెడ్‌లైన్ విధించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు రూ. 54 కోట్లు విడుదలైనట్లు అధికారులు తెలపగా, రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా ఈ నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాలని సీఎం తేల్చి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను సైతం మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. హెల్త్ సిటీ పనులను వేగవంతం చేస్తూ కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పారిశ్రామిక కంపెనీలు ఒప్పందాలు (వీశీఖం) చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోకి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే సింగిల్ విండో విధానాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

# అసిఫాబాద్ వేదికగా

# ఇందిరమ్మ ఇండ్లు

**మొదటిపేజీ తరువాయి..** 1.20 లక్షల ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాగా, జూన్ నాటికి 2.35 లక్షల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాలు కేవలం ఆర్భాటాలకే పరిమితమయ్యాయని విమర్శిస్తూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ. 22,700 కోట్ల వ్యయంతో 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన గుర్తుచేశారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ. 5 లక్షలను నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి నిరుపేదకూ ఇల్లు దక్కే వరకు ప్రభుత్వ కృషి కొనసాగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఆదివాసీ జిల్లా అయిన ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా వారి సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళలను కుటుంబానికి ఆధారస్తంభాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను మంత్రులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ వేదికగా బ్రిక్స్

**మొదటిపేజీ తరువాయి..** సంబంధాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆ తర్వాత రష్యాలోని కజాన్ నగరంలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ, జిన్‌పింగ్‌లు పరస్పరం భేటీ అయ్యారు. ప్రస్తుతం అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధ సంక్షోభం వంటి కీలక అంశాల్లో బ్రిక్స్ కూటమిలోని కొన్ని దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయనే వార్తలు వస్తున్న నేపథ్యంలో, రష్యా, చైనా అధినేతల తాజా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల, ప్రతినిధుల సమావేశంలో కూడా సభ్య దేశాల మధ్య ఉన్న అభిప్రాయబేధాల కారణంగా ఎలాంటి ఉమ్మడి ప్రకటన విడుదల కాలేదు. ఈ పరిణామాల నడుమ న్యూఢిల్లీలో జరగబోయే ఈ శిఖరాగ్ర సమావేశం అత్యంత కీలకంగా మారనుంది.

## గంగమాంబ జాతరలో పాల్గొన్న చంద్రబాబు

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులు**

**చిత్తూరు,మే 20 :** చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# కులగణనకు గ్రీన్ సిగ్నల్

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు బుధవారం విచారణ జరిపి సంచలన తీర్పును ఇచ్చింది. కుల ప్రాతిపదికన జనగణన జరగాలా వద్దా అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇటువంటి పాలనాపరమైన అంశాలలో న్యాయస్థానాల జోక్యం ఉండబోదని ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజంలో వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో ఖచ్చితమైన గణాంకాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని న్యాయస్థానం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ప్రభుత్వాలు చేపట్టే వివిధ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు సమర్థవంతంగా చేర్చడానికి కులగణన ఎంతగానో దోహదపడుతుందని, ఇది తప్పనిసరి అని కోర్టు అభిప్రాయపడింది. ఈ వ్యవహారం పూర్తిగా ప్రభుత్వాల విధాన పరిధిలోకి వస్తుందని స్పష్టం చేస్తూ, కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది.

## తమిళనాడులో నేడు మంత్రివర్గ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి..** గత కొన్ని దశాబ్దాలుగా తమిళనాడులో ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ, సుదీర్ఘ కాలం పాటు డీఎంకేతో పొత్తు కొనసాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో నేరుగా చేరకుండా కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తూ వచ్చింది. అయితే ఇటీవలి ఎన్నికల అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకేతో పొత్తుకు స్వస్తి పలికి, ప్రభుత్వం ఏర్పాటు కోసం విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కాంగ్రెస్ జతకట్టింది. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే ఒంటరిగా 118 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన మెజారిటీకి మరో 10 సీట్లు తక్కువ కావడంతో పొత్తుల అనివార్యత ఏర్పడింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, వీసీకే పార్టీలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో, ఆయన మే 10న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ సమయంలో విజయ్‌తో పాటు తొమ్మిది మంది మంత్రులుగా బాధ్యతలు స్వీకరించగా, తాజాగా జరుగుతున్న ఈ విస్తరణ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా దశాబ్దాల తర్వాత తమిళనాట అధికారంలో భాగస్వామి కాబోతోంది.

# గ్యాసిఫికేషన్‌తో బొగ్గు

# వనరులకు అదనపు విలువ

**మొదటిపేజీ తరువాయి..** కోరారు. దక్షిణ భారతదేశపు బొగ్గు సరఫరా, విద్యుత్ అవసరాలను తీర్చడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని, సంస్థ భవిష్యత్ ప్రగతికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని భట్టి విక్రమార్క వివరించారు. ఈ క్రమంలోనే గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్ తెలంగాణ విద్యుత్ అవసరాలకు అత్యంత కీలకమని, గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లుగా ఎలాంటి కార్యకలాపాలు ప్రారంభం కానందున, దీనిని సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తాడిచెర్ల కోల్ బ్లాక్ అభివృద్ధిపై చర్చిస్తూ, ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్, అన్వేషణ పనులను పూర్తి చేసిందని, అందువల్ల ఎంఎండీఆర్ (వీవీణ=) చట్టం 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతులు మంజూరు చేసి మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఉపముఖ్యమంత్రి లేవనెత్తిన అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం మరియు తాడిచెర్ల బ్లాకుల అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలోనే ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సింగరేణి సీఎండీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్లు గౌతమ్ పొట్రు, కె. వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన తాటిముంజలు

## తిన్న చంద్రబాబు దంపతులు

**కార్మికుడితో ముచ్చిటించి యోగక్షేమాలు ఆరా**

**చిత్తూరు,మే 20 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి పాతరోజులను గుర్తు తెచ్చుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయన్నారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

**సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం**

**నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి**

**న్యూఢిల్లీ, మే 20 :**
విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన ట్రైనీ ఐఎఎస్‌లు

**హైదరాబాద్,మే20(ఆర్ఎన్ఎ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు కలుసుకున్నారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో వీరు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మావేశంలో సంస్థ వైస్ చైర్మన్ శాంతి కుమారి,కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణిలు కూడా పాల్గొన్నారు.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

**సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక**

**ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి**

**ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్**

**పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్**


**హైదరాబాద్, మే20 :** డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్‌డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు.
సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ... డిపోర్టమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా ÷ర్ డిపా÷-టం÷-మెంట్ చర్యలు తీసుకోవాలి.. మునిసిపల్ డిపార్ట్‌మెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని ÷ర్ డిపోర్టమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు.

# పేటలో బెల్ట్ దందా ఆపేది ఎవరు

- అశ్వరావుపేటలో మద్యం దందా పట్టించుకోని అధికారులు మద్యం దందకు వత్తాస్తు పలికేది ఎవరు
- చూసి చూడనట్లుగా ఎక్సైజ్ అధికారులు మౌనం

జన సంఘర్షణ 20-5-2026

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో మరి చుట్టుపక్కల గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా విక్రమిస్తున్నారు. బెల్టు షాపులు దొర అమాయకపు గిరిజనుల వద్ద నుండి సిండికేట్ పేరుతో మద్యం ప్రియులు లకు జేబుకు చిల్లు పెడుతున్నారు. గతంలో మద్యం కావాలంటే కిలోమీటర్ మేర ప్రయాణం చేసి పట్నానికివెళ్లాల్సి వచ్చింది. దీనివల్ల సమయం వృధా అవడమే కాకుండా నిద్రలేమి ఆరోగ్య సమస్య తలెత్తేవి అయితే ఇప్పుడు ఎక్సైజ్ అధికారుల కృప వల్ల పల్లెలలో వీధికో బెల్ట్ షాపు వెలిసింది ఇంటి సమయంలోనే మందు




దొరకడంతో సమయం కలిసొస్తుందని సంతోషించే లోపే ధరల రూపంలో షాక్ తగులుతుంది లైసెన్స్ షాప్ యజమానులు సిండికేటుగా ఏర్పడి బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రమిస్తుంటే బెల్టు షాపు నిర్వాహకులు




సామాన్యుడు నుంచి అంతకుమించి వసూలు చేస్తూ నడ్డి విరుస్తున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తుంటే సామాన్య కూలీ సంపాదన దోచుకుంటున్నారు. ఎక్సేంజ్ అధికారి కళ్ళముందే ఈ సమంతారా వ్యవస్థ నడుస్తున్న నమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి బెల్ట్ షాపులు ఎత్తు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న మెడికల్ షాపుల బంద్

కోటగిరి పోతంగల్/మే 20/(జన సంఘర్షణ)

కోటగిరి, పోతంగల్ మండలాల్లో మెడికల్ షాప్‌ల బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాల కోసం తెచ్చిన జీవో 817ను తక్షణమే రద్దు చేయా లని నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి కోటగిరి మండలంలో మెడికల్ షాప్‌ల బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాల కోసం తెచ్చిన జీవో.817ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా నిర్వాహకులు మండలంలోని మెడికల్ దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

**మెడికల్ షాప్‌లపై తీవ్ర ప్రభావం...**


ఈ సందర్భంగా కోటగిరి పోతంగల్ మండలాల మెడికల్ షాపుల అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి సితాలే విజయ్ మాట్లాడుతూ.. ఆన్?లైన్? ద్వారా మందులు విక్రయాలు చేయడం, అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయన్నారు. అలాగే చిన్న మెడికల్ షాప్‌లపై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాప్?ల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జీవో 817ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగ భూషణం గౌడ్, దేవుడి సాయిలు, సాయాగౌడ్, నరేందర్, లింగారాం, గోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## లంచం ఇవ్వకపోవడంతో అమాయక యువకుడిని అరెస్టు చేసి జైలుకు పంపిన వైనం

సికింద్రాబాద్ బోయిన్పల్లి/మే 20/(జన సంఘర్షణ)

కండిషన్ బెయిల్‌పై వచ్చిన లంచం డిమాండ్తో ఏసిబికి పట్టించిన బాధితుడు రూ 30. వేలు లంచం తీసుకుంటుండగా సికింద్రాబాద్ బోయిన్పల్లి మహిళ ఎస్సై ఏసీబీ అధికారులకు రెడ్డి హ్యాండ్ గా పట్టుబడింది. స్టేషన్ రైటర్ తో కలిసి లంచం డిమాండ్ చేయడంతో ఇరువురిని బాయుదుడు అవినీతిని నిరోధక శాఖకు పట్టించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రేమ వివాహం చేసుకొని తల్లి దండ్రులు ఒప్పుకోవడం లేదని సహాయం కోసం సికింద్రాబాద్ లోని బోయిన్పల్లి పోలీసులను అభిషేక్ అనే యువకుడు ఆశ్రమించాడు. తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలని పోలీస్ స్టేషన్కు రావాలని పిలిచి డబ్బులు అడిగినా మహిళ ఎస్సై నందిత. డబ్బులు ఇచ్చేందుకు అభిషేక్ నిరాకరించడంతో, తండ్రిని కొట్టాడు అని అభిషేక్ పై కేసు నమోదు చేసి జైలుకు పంపించింది. జైలు నుండి బెయిల్ మీద విడుదలయ్యాక ప్రతి సోమవారం సంతకం







చేసేందుకు స్టేషన్కు వస్తున్న అభిషేక్ ను రైటర్ విజయ్ రూ , 10. వేలు ఎస్సై, నందిత. రూ, 30. వేలు డిమాండ్ చేసింది. ఇష్టపూర్వకంగా, ప్రేమించి పెండ్లి చేసుకుంటే, మేజర్ అయినప్పటికీ పోలీసు అధికారులు అనవసరంగా కేసు పెట్టి జైలుకు పంపించడమే కాకుండా. మళ్లీ లంచం డిమాండ్ చేయడంతో విసిగిపోయి అభిషేక్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏసీబీ అధికారుల సూచనతో బుధవారం బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో పోలీస్ పోలీసు అధికారులకు అభిషేక్ లంచం ఇచ్చేందుకు వచ్చాడు. స్టేషన్ ఆవరణలోని తన స్కూటీ తాళం ఇచ్చి డిక్కీలో డబ్బులు పెట్టుమని ఎస్సై నందిత. బాదుడికి చెప్పింది. బాధితుడు స్కూటీ లో డబ్బులు పెట్టగానే ఎస్సై నందితను. రైటర్ విజయను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదైన చేసి ఏసీబీ కోర్టులో ఏసిబి అధికారులు హాజరు పరిచారు.

# హిందూ సమ్మేళనానికి ఆహ్వానం

- పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

హైదరాబాద్, మే 20 (జన సంఘర్షణ):

గాంధీనగర్ డివిజన్ లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తా వద్ద హిందూ సమ్మేళన నిర్వహన సమితి ఆధ్వర్యంలో 23 మే 2026 శనివారం సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి డివిజన్‌లోని హిందుబంధువులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమ పోస్టర్ నీ ముత్యాలమ్మ ఆలయంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డివిజన్‌లోని హిందు బంధువులు, యువకులు, హిందూ సంఘాల నాయకులు, దేవాలయాల కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మన హిందూ ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రామకృష్ణ శాస్త్రి, వెంకటరమణ,డా. చంద్రశేఖర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్,ఆనంద్ రావు, సోమిషెట్టి శ్రీనివాస్, రాధాకృష్ణ, సత్యనారాయణ, శకుంతల, శశికళ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో జోరుగా క్షేత్రస్థాయి పరిశీలన

- ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

ఇల్లందు మే 20 (జన సంఘర్షణ)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుండగా, క్షేత్రస్థాయిలో ఆ పనులు శరవేగంగా దూసుకుపోతున్నాయి. ఇల్లందు మున్సిపాలిటీ 17వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి, పనుల ప్రగతిని పరిశీలించడం లబ్ధిదారుల్లో కొండంత ధైర్యాన్ని నింపింది. స్థానిక వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు ప్రత్యేక పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బోళ్ల సూర్యం, 20వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి పనులను పర్యవేక్షిస్తుండడం, నిరుపేదలకు నాణ్యమైన గూడును అందించాలనే వారి నిబద్ధతకు అద్దం పడుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నిజం కావడమే లక్ష్యంగా సాగుతున్న ఈ అంకితభావం, సమాజంలో నిరుపేదల ఆత్మగౌరవాన్ని ఎంతగానో పెంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

ఇల్లందు మే 20 (జన సంఘర్షణ)

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేసే 'ఇందిరమ్మ గృహాల' క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం మున్సిపాలిటీలో పండుగలా సాగుతోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఆధ్వర్యంలో 17వ వార్డులో వైస్ చైర్మన్ పెండ్యాల రాజు సమన్వయంతో, అలాగే 19వ వార్డులో కాంగ్రెస్ నాయకురాలు పత్తి స్వప్న పర్యవేక్షణలో లబ్ధిదారుల ఇళ్లను స్వయంగా సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం విశేషం. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, కౌన్సిలర్ ఎండి జాఫర్, కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, నాయకులు పెండ్యాల హరికృష్ణ, పత్తి రంజిత్, ఎస్కే వాజిద్, అను, బాబాలతో కూడిన పెద్ద సంఖ్యలో నాయకుల బృందం ఈ పర్యటనలో భాగస్వాములైంది; అధికార యంత్రాంగం కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, స్వయంగా పేదల గుమ్మాల వద్దకు వెళ్లి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలను చేర్చాలనే ఈ సంకల్పం, సంక్షేమ రాజ్య స్థాపనకు, సామాన్యుడి ఆత్మగౌరవ పెంపునకు నిజమైన నిదర్శనంగా నిలుస్తూ ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.



## ఇల్లందులో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సడక్ బంద్, భారీ ర్యాలీ

- రైతు సంక్షేమమే లక్ష్యం:

దేశానికి వెన్నెముక అయిన రైతును కాపాడుకోవడమే ధ్యేయంగా అఖిలభారత రైతుకూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలో నిర్వహించిన సడక్ బంద్, రైతుల భారీ ర్యాలీ రైతాంగ పక్షపాతిగా నిలిచింది. కొనుగోలు చేసిన మొక్కజొన్నలను వెంటనే గోదాములకు తరలించాలని, ధాన్యం డబ్బులను రైతులకు త్వరితగతిన చెల్లించాలని, ప్రభుత్వమే గోనె సంచులు సరఫరా చేయడంతో పాటు అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్నలను కూడా మానవీయ కోణంలో కొనుగోలు చేయాలంటూ అన్నదాతలు శాంతియుతంగా, హక్కుల కోసం గళమెత్తారు; తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నం పెట్టే రైతు, ప్రతికూల పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించినప్పుడే వ్యవసాయం పండుగగా మారుతుందని మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందనే ఒక బలమైన ఆలోచనను ఈ సడక్ బంద్ పాలక యంత్రాంగంలో రేకెత్తిస్తోంది.




## తిరుమలపూర్ గ్రామం నుండి బోధన్ గోషాలకు 210 గడ్డి మోపులు పంపడం జరిగింది

పొతంగల్/మే 20/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లోని తిరుమలపూర్ గ్రామానికి చెందిన రాజు పటేల్ మనవడు అయాన్ష్ పటేల్ ఆధ్వర్యంలో బోధన్ ఏక చక్రస్వర గోశాలకు 210 గడ్డి మోపులు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అజయ్, పూజ, విజయ్, సాయి కృష్ణ, పబ్బా శేఖర్, కాశి, తదితరులు పాల్గొన్నారు.



## కాచాపూర్: వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఎం

భిక్కనూర్, మే 20 ( జన సంఘర్షణ )

కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం కాచాపూర్లో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సివిల్ సప్లైస్ డీఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. తూకం పూర్తి అయ్యి కేంద్రంలో నిలువ ఉన్న వరి బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
21 మే 2026

## సబ్‌రిజిస్ట్రార్‌పై అక్రమాస్తుల కేసు నమోదు.. భారీగా నగదు, బంగారం స్వాధీనం

హనుమకొండ జిల్లా/మే 20/(జన సంఘర్షణ)

హనుమకొండ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు భారీ దాడులు నిర్వహించారు. దావులూరి ఆనంద్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు, ఆయన నివాసంతో పాటు బంధువులకు చెందిన పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అవినీతి పద్ధతులు, అక్రమ మార్గాల్లో ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక చట్టం 1988 (2018 సవరణ) సెక్షన్ 13(1)(బి) తీ/ష 13(2) కింద కేసు నమోదు చేసినట్లు ఏసీబీ తెలిపింది.

తనిఖీల్లో ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి:రూ. 71,56,708 విలువైన రెండు ఇళ్లు. రూ. 28,37,000 విలువైన ఆరు ఓపెన్ ప్లాట్లు. రూ. 24,50,450 నగదు.రూ. 7,05,367 బ్యాంకు నిల్వలు.రూ. 6,07,700 విలువైన గృహోపకరణాలు.రూ. 13,25,000 విలువైన ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లు. రూ. 819.500 గ్రాముల బంగారు ఆభరణాలు, 2264.500 గ్రాముల వెండి ఆభరణాలు (విలువ..రూ. 43,16,930).. ఇప్పటివరకు గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ. 1,94,01,765గా అధికారులు అంచనా వేశారు. అయితే మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని తెలిపారు. ఇంకా ఇతర ఆస్తులపై విచారణ కొనసాగుతోందని, అక్రమాస్తుల పరిమాణాన్ని పూర్తిగా నిర్ధారించేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ప్రజా సేవకులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. అలాగే వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్/@Telangana ACB ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ స్పష్టం చేసింది.



## మే 21 నుంచి సరస్వతి అంత్య పుష్కరాలు... కాళేశ్వరంలో భారీ ఏర్పాట్లు

కాళేశ్వరం/మే 20/(జన సంఘర్షణ)

2026: తెలంగాణలో అత్యంత ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన సరస్వతి అంత్య పుష్కరాలు మే 21 నుంచి కాళేశ్వరంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. జూన్ 1 వరకు మొత్తం 12 రోజుల పాటు జరిగే ఈ పుష్కర మహోత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు రూ. 30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేసింది.

**2026 తొలి పుష్కర స్నానం ఎప్పుడు?**

మే 21 ఉదయం 5:43 గంటలకు కాంచీ పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, తెలంగాణ గవర్నర్ శివపాదవ్ శుక్లా తొలి పుష్కర స్నానం చేయనున్నారు.

పుష్కరాల సందర్భంగా 30 నుంచి 40 లక్షల మంది భక్తులు కాళేశ్వరానికి వచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక షెల్టర్లు, తాటి చాపలు, ౹ా ప్యాకెట్లు ఏర్పాటు చేశారు.

**భద్రత కోసం ప్రత్యేక చర్యలు**

100 మంది నిపుణులైన ఈతగాళ్లను నియమించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, బోట్లు, లైఫ్ రింగ్స్ సిద్ధం చేశారు. 200 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ. 90 షటిల్ బస్సులు భక్తుల రవాణాకు సిద్ధం. వైద్య, పారిశుధ్య ఏర్పాట్లు 23 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి 300 మంది వైద్య సిబ్బందిని నియమించారు. అంబులెన్సులు అన్ని కీలక ప్రాంతాల్లో అందుబాటులో ఉంచారు. 500 పోర్టబుల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక ఆకర్షణలు**

ప్రతి రోజు ఉదయం హోమాలు నిర్వహించనుండగా, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మ్యూజియం కూడా ఏర్పాటు చేశారు. నాగేంద్ర స్వామి ఆలయాన్ని పునరుద్ధరించారు. భక్తుల కోసం నిరంతర విద్యుత్ సరఫరా, పార్కింగ్ సదుపాయాలు, మీడియా సెంటర్ వంటి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు.




## డాక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

- **ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టముక్కల జెశ్వంత్ రావు (దేశాల్),శేరి సతీష్ రెడ్డి.**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 20 (జన సంఘర్షణ):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టముక్కల జెశ్వంత్ రావు (దేశాల్) బుధవారం రోజు కేపీహెబీ కాలనీలో సరళదేవి ఫౌండేషన్, గౌతమ్ న్యూరో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ క్యాంపులో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి జెశ్వంత్ రావు చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం వసంత నగర్ కాలనీలో పీజీఆర్ చేతుల మీదుగా ప్రారంభించబడిన అభివృద్ధి శిలాఫలకం తొలగించబడినట్లు మీడియా ద్వారా సమాచారం అందడంతో, బండి రమేష్ సూచన మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రజా అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం భంగం కలిగించరాదని హెచ్చరిస్తూ, శిలాఫలకాన్ని యథావిధిగా పునరుద్ధరించాలని సంబంధిత వారికి సూచించారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి,నాగిరెడ్డి ,తూము వేణు, దేశాల్ మిత్రమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్‌ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా/మే 20/(జన సంఘర్షణ)

రాజన్న సిరిసిల్ల జిల్లా సుభాష్ నగర్‌కు చెందిన గంగల ఎల్లయ్య అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,00,000 రూపాయల విలువ గల ఎల్‌ఓసీ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




## రేపు కోటగిరిలో రాజీవ్ గాంధీ వర్ధంతి

కోటగిరి/మే 20/(జన సంఘర్షణ)

కోటగిరి మండల కేంద్రంలోని 21/05/2026/ గురువారం ఉదయం 8 గంటలకు రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహిస్తున్నాం. కావున కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, పాక్స్ మాజీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద రావాలని మా యొక్క మనవి. మీ షాహిద్ హుస్సేన్ కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నాడు.



## కొలనూరులో రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

సిరిసిల్ల జిల్లా వేములవాడ/మే 20/(జన సంఘర్షణ)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని మర్రిపల్లి ,కొలనూరులో రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించిన విప్.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మిల్లర్లు నిబంధనలు పాటించాలని స్పష్టం చేసిన విప్ రైస్ మిల్లర్లు ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని,రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరిక.



## శాసనసభ్యులు లక్ష్మీ కాంతారావు తోట అన్నఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

కామారెడ్డి జిల్లా, మద్నూర్/మే 20/(జన సంఘర్షణ)

శాసనసభ్యులు లక్ష్మీ కాంతారావు తోట గారి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్నూర్ మరియు సబ్ యార్డ్ జుక్కల్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పాక్స్ ద్వారా జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అయిల్‌వార్ సౌజన్య రమేష్, పాక్స్ చైర్మన్ శివానంద్ పటేల, జుక్కల్ మండల అధ్యక్షులు రమేష్ దేశాయ్, మాజీ-ూవీజ చైర్మన్ సాయగౌడ్ గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగు నాయక్, దిలీప్ పటేల్, సర్పంచులు, ఉపసర్పంచులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తూ జొన్నల కొనుగోలు ప్రారంభించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు సంచలన తీర్పు...కాంగ్రెస్ పోరాటానికి విజయం

హైదరాబాద్/మే 20/(జన సంఘర్షణ)

జనగణనలో కుల గణన జరిగి తీరాల్సిందే! కుల గణనపై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం! కేంద్రానికి డిమాండ్-దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలి! కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి సామాజిక న్యాయ సంకల్పానికి దక్కిన విజయం.

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయమైన కుల సర్వేనే నేడు దేశానికి దిక్సూచి. ఈ మేరుకు సుప్రీంకోర్ట్ న్యాయ వ్యవస్థకు, రాష్ట్ర మంత్రివర్గాని తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలను తెలియజేస్తున్న తుంగతుర్తి నియోజకవర్గం టీపీసీసీ సోషల్ మీడియా మూడ్ మోహన్ నాయక్ పేర్కొన్నారు.



## అగ్నిలా మాట...

అదిలాబాద్/మే 20/(జన సంఘర్షణ)

అమృతంలా మనసు...
డాక్టర్ నరేష్ జాదవ్ వ్యక్తిత్వం...!
ప్రజల కన్నీటి చరిత్ర చదివిన నాయకుడు, బాధల భాష అర్థం చేసుకున్న మనిషి...
పదవి కోసం కాదు, ప్రజల కోసం పోరాడే ప్రజానాయకుడు...!
వేదికపై గర్జిస్తే అన్యాయం వణికిపోతుంది...
ప్రజల మధ్య నడిస్తే ఆశలు చిగురిస్తాయి...!
కాంగ్రెస్ జెండా కేవలం ఆయన భుజంపై కాదు,
ఆయన గుండెలో ఎగురుతోంది...
సత్యం కోసం స్వరం ఎత్తే ధైర్యం, సేవ కోసం జీవితం అర్పించే త్యాగం...
ఆయన అడుగుల్లో కనిపించే మహోన్నత గుణాలు...!
డాక్టర్ నరేష్ జాదవ్ అంటే ఒక పేరు కాదు... ప్రజల విశ్వాసానికి ప్రతిరూపం...
పేదవాడి ఇంటి వెలుగు... యువతకు స్ఫూర్తి...
జిల్లా రాజకీయాల్లో ఒక ధృవతార...!
ఎన్ని తుఫాన్లు వచ్చినా నిలబడే పర్వతంలా...
ఎన్ని విమర్శలు వచ్చినా నవ్వుతూ ముందుకు సాగే యోధుడిలా...!
ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు
అని, నరేష్ జాదవ్ డిసిసి అధ్యక్షుడు అదిలాబాద్ పేర్కొన్నారు.




## తిరుపతి గంగమ్మను దర్శించుకున్న టీటీడీ జేఈవో శరత్

కుప్పం,మే 20 (జన సంఘర్షణ):

కుప్పంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మను టీటీడీ జేఈవో ఏ. శరత్ దర్శించుకున్నారు. బుధవారం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ విశ్వరూప దర్శన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాత్రి టీటీడీ జేఈవో ఏ శరత్ దంపతులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వెంట మాజీ తిరుపతి గంగమ్మ టెంపుల్ కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, ఆలయ కమిటీ చైర్మన్ రవిచంద్రబాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మద్యం ధరల పెంపునకు ప్రభుత్వం యోచన

**హైదరాబాద్/మే 20/(జన సంఘర్షణ)**




ప్రస్తుతం రాష్ట్రంలో విక్రయిస్తున్న అన్ని రకాల మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుంచి 15 శాతం వరకు ధరలను పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తెలంగాణ అవతరణ దినోత్సవం (జూన్ 2) తర్వాత ఈ ధరల పెంపు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో మద్యం ధరల పెంపునకు ప్రభుత్వం యోచన తెలంగాణ రాష్ట్రంలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.

రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే లక్ష్యంతో ప్రభుత్వం ఈ దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో విక్రయిస్తున్న అన్ని రకాల మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుంచి 15 శాతం వరకు ధరలను పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇంధన ధరలు పెరిగాయి. దీని కారణంగా మద్యం సీసాల తయారీకి అవసరమైన ఎల్పీజీ, సహజ వాయువు లభ్యతపై ప్రభావం పడింది. ఇది ఉత్పత్తి వ్యయాన్ని పెంచింది. గ్లాస్ బాటిళ్లు, రవాణా ఖర్చులు, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలలో గణనీయమైన పెరుగుదల నమోదైంది. పెరిగిన ఉత్పత్తి వ్యయాల కారణంగా తాము నష్టపోతున్నామని, ధరలను సవరించాలని డిస్టిలరీలు, బ్రేవరీస్ కంపెనీలు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలను భర్తీ చేయడానికి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి మద్యం ధరల పెంపు అనివార్యమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## జనగణనలో కులగణన చేయాలంటూ సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఆర్ కృష్ణయ్య, భేరి రామచంద్ర యాదవ్

**హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 20 (జన సంఘర్షణ):**



భారత దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలంటూ సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడంపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక జాతీయ సభ్యులు, బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయంను స్వాగతిస్తూ బేరి రామచంద్ర యాదవ్ ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. జనగణనపై సానుకూలంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయం సంతోషంగా ఉందని అన్నారు. జనగణలో కులగనన చేయాలంటూ నిర్ణయించడం బీసీ కులాలకు మేలు జరగడమే అని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. దీనిపై రిజర్వేషన్లు సమగ్రంగా అమలవుతాయని తెలంగాణ రాష్ట్రంలో జాతీయస్థాయిలో బీసీ కులాలకు రాజకీయ విద్యాపరమైన హక్కులను రిజర్వేషన్లు మరింతగా పొందే అవకాశం ఉందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే జాతీయస్థాయిలో జనగణన చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు.

## తెలంగాణ డీజీపీ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి గవర్నర్‌తో భేటీ

**హైదరాబాద్/మే 20/(జన సంఘర్షణ**



తెలంగాణ డీజీపీ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి గవర్నర్‌తో భేటీ. తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ సోమవారం తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాలను రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం లోక్‌భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ యంత్రాంగం పనితీరు, ఇతర కీలక అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలు, పోలీస్ శాఖ ఆధునీకరణ వంటి విషయాలపై గవర్నర్ తన అభిప్రాయాలను అధికారులతో పంచుకున్నారని తెలిసింది. డీజీపీ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్రంలో ప్రస్తుత పరిపాలనాపరమైన, భద్రతాపరమైన విషయాలను గవర్నర్‌కు వివరించినట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అవసరమైన సూచనలను గవర్నర్ అధికారులకు అందించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఫ్యూచర్ సిటీ డిజైన్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచనలు తెలంగాణలో ఐటీ రంగ విస్తరణ: జిల్లాలకు ప్రోత్సాహకాలు, ఆసిఫాబాద్‌లో 'ఇందిరమ్మ పండుగ': సీఎం చేతుల మీదుగా రెండో దశ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభం. ఉపాధి హామీ, చేయూత పెన్షన్ సర్వేలపై అధికారులకు ఆదేశాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రతినిధులు: ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం. సింగరేణి ఆధునీకరణ, ఇంధన భద్రతపై కేంద్ర మంత్రికి వినతి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు: ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం

**హైదరాబాద్/మే 20/(జన సంఘర్షణ)**

రేవంత్ రెడ్డిని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా, ఈ ఏడాది ఎఫ్‌టీసీసీఐ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రికి ఆహ్వానం అందించారు. రవి కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని కలిసి, రాబోయే ప్రతిభా పురస్కారాల కార్యక్రమం గురించి వివరించింది.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ఈ ఏడాది ఎఫ్‌టీసీసీఐ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రికి ఆహ్వానం అందించారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు ఆర్. రవి కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని కలిసి, రాబోయే ప్రతిభా పురస్కారాల కార్యక్రమం గురించి వివరించింది. రాష్ట్రంలో వాణిజ్య, పారిశ్రామిక రంగాల పురోగతికి ఎఫ్‌టీసీసీఐ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతినిధుల ఆహ్వానాన్ని స్వీకరించి, కార్యక్రమానికి హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యాపార, పారిశ్రామిక వర్గాల పాత్రను ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఫెడరేషన్ డైరెక్టర్ పి. సంగీత, ఎఫ్‌టీసీసీఐ ప్రతిభా పురస్కారాల కమిటీ చైర్మన్ కె.



భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాబోయే కార్యక్రమ నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు. ఎఫ్‌టీసీసీఐ ప్రతిభా పురస్కారాలు ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులను, సంస్థలను గుర్తించి సత్కరించేందుకు ఉద్దేశించబడ్డాయి. ఈ పురస్కారాల కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## వరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ ఇంట్లో ఏసీబీ సోదాలు: రూ.30 కోట్ల అక్రమ ఆస్తుల గుర్తింపు

**వరంగల్/మే 20/(జన సంఘర్షణ)**


ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై జరిగిన ఈ దాడుల్లో సుమారు రూ.30 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఈ ఆస్తుల విలువ సుమారు రూ.30 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**వరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ ఇంట్లో ...**

వరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ ఇంట్లో ఏసీబీ సోదాలు: రూ.30 కోట్ల అక్రమ ఆస్తుల గుర్తింపు వరంగల్‌లో సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ ఆస్తుల విలువ సుమారు రూ.30 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ అక్రమంగా కూడబెట్టినట్లుగా భావిస్తున్న ఆస్తులపై అధికారులు దృష్టి సారించారు.

సారాంశం :

వరంగల్‌లో సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ ఇంట్లో అవినీతి



నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై జరిగిన ఈ దాడుల్లో సుమారు రూ.30 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే ఆయన నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ

- **రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయం కోరిన తెలంగాణ రచయిత**

**ఢిల్లీ/మే 20/(జన సంఘర్షణ)**

ఈ సందర్భంగా కింద అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ: రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయం కోరిన తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో న్యూఢిల్లీలో సమావేశమై, రాష్ట్ర అభివృద్ధి, విద్యా మౌలిక వసతులు, మూలధన వ్యయాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనలో వేగాన్ని పెంచడానికి కేంద్రం సహకరించాలని కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులకు ఈ మినహాయింపు అవసరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో న్యూఢిల్లీలో సమావేశమై, రాష్ట్ర అభివృద్ధి, విద్యా మౌలిక వసతులు, మూలధన వ్యయాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా " కింద అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్రంలో విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న భారీ పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనలో వేగాన్ని పెంచడానికి కేంద్రం సహకరించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్రంలో విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న భారీ పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనలో వేగాన్ని పెంచడానికి కేంద్రం సహకరించాలని కోరారు. విద్యా రంగంలో చేపడుతున్న పెట్టుబడులకు సంబంధించి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ ఆమోదించిన విదేశీ ద్రవ్య సహకార ప్రాజెక్టులకు పరిమితుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులకు ఈ మినహాయింపు అవసరమని తెలిపారు.

ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా విద్య, వైద్య రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడుతుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ




సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. నిధుల విడుదలకు సానుకూల స్పందన ఉంటుందని ఆశిస్తున్నారు.

## ఘనంగా ప్రముఖ కథానాయకుడు యువ నందమూరి తారకరామారావు జన్మదిన వేడుకలు

**పుంగనూరు బుధవారం మే 20 జనసంఘర్షణ :**

పుంగనూరు పట్టణం ఎన్టీఆర్ సర్కిల్‌లో యువ నందమూరి తారక రామారావు 41వ జన్మదిన వేడుకలను అన్నమయ్య జిల్లా ఎన్టీఆర్ టు ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షుడు డి అప్పిరెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం, జన్మదిన కేక్ కట్ చేసి జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ కూడలి దద్దరిల్లింది, ఈ సందర్భంగా, అప్పిరెడ్డి యాదవ్ మాట్లాడుతూ.. ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు తనయుడు నందమూరి హరికృష్ణ ముద్దుబిడ్డ ప్రముఖ కథానాయకుడు యువ నందమూరి తారక రామారావు 41 వ జన్మదిన వేడుకలను పుంగనూరు పట్టణం ఎన్టీఆర్ సర్కిల్లో జన్మదిన వేడుకలను నిర్వహించేందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు, నందమూరి తారక రామారావు ఆయురారోగ్యాలతో ఆ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా ఉండాలని, తెలుగు ప్రజలే కాక భారతదేశ ప్రజల ఆదరాభిమానాలు పొందాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



# గంటావూరు జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**పలమనేరు, మే 20 (జనసంఘర్షణ):**



పలమనేర్ మున్సిపల్ పరిధిలోని గంటావూరులో ఈ నెల 25 నుంచి 27 వరకు జరగనున్న గంగమ్మ జాతరకు విచ్చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని దేవస్థాన కమిటీ చైర్మన్ డాక్టర్ మురుగన్ బుధవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంట ఊరు తిరుపతి గంగమ్మ దేవస్థాన కమిటీ ఎమ్మెల్యేను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలసి సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 25న అమ్మవారి శిరస్సు మెరవణి, 26 న అమ్మవారి విశ్వరూప దర్శనం, 27న జలధి కార్యక్రమాలు ఉంటాయని జాతరకు తప్పక విచ్చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ శ్రీధర్ తో పాటు జనసేన నాయకులు జిల్లేడు అరుణ్ కుమార్ తదితరులున్నారు.

# వడ్డూరు గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



- ఘనంగా ఆహ్వానించిన గ్రామస్థులు

**పలమనేరు, మే 20 (జనసంఘర్షణ):**
పలమనేరు నియోజకవర్గం, పెద్దపంజాని మండలం కొలత్తూరు పంచాయతీ గూబగుండ్ల పల్లి (వడ్డూరు) నందు జరిగిన గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో ఆయన మండల టీడీపీ నాయకులతో కలసి ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు మంగళహారతులతో మంగళవాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం తెలియగా జాతర నిర్వహకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... పల్లెలు పాడిపంటలతో కళకళలాడాలని , ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు."మన సంస్కృతి, సంప్రదాయాలకు ఈ జాతరలు ప్రతిబింబాలని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకునే ఈ పండుగలో అందరితో కలసి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు."ఈ కార్యక్రమాల్లో నాయకులు మురహరి రెడ్డి, రోజా రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీ రాములు, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం గ్రామస్థులు రఘు, రామూర్తి, సూరి, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# కల్లుగీత కార్మికులను ఆప్యాయంగా పలకరించిన సీఎం దంపతులు

**కుప్పం,మే 20 (జనసంఘర్షణ):**



కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి దంపతులు తంజమ్మకొట్టాలు వద్ద ఆగారు. కల్లుగీత కార్మికులు తాటిముంజలు తీస్తుండగా కాన్వాయ్ను నిలిపి వారి వద్దకు సీఎం చంద్రబాబు దంపతులు వారి వద్దకు వెళ్లారు .ముంజలు తీసి ఇవ్వండి.రుచి చూస్తాం అని అడిగారు. కార్మికులు అందించిన తాజా తాటిముంజలను సీఎం దంపతులు రుచి చూశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులతో ముఖ్యమంత్రి కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. వారి పనితీరు, కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,సురేష్, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి కొనసాగిన పారిశుద్ధ పనులు

- పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.
- మున్సిపల్ కమిషనర్ స్పందన పట్ల ప్రజల సర్వత్ర హర్షం.



**కుప్పం,మే 20 (జనసంఘర్షణ):**
కుప్పం మున్సిపల్ పరిధిలో అర్ధరాత్రి సైతం పారిశుద్ధ పనులు కొనసాగుతున్నాయి. కుప్పంలో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోమవారం అగ్నిగుండం, మంగళవారం అమ్మవారి శిరసు ఊరేగింపు, బుధవారం అమ్మవారి విశ్వరూప దర్శన సేవా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు లక్షలాదిమంది భక్తులు కుప్పంకు తరలివచ్చారు. దీంతో ఎక్కడ పారిశుద్ధ లోపం లేకుండా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు చర్యలు తీసుకున్నారు.

# శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మకు పట్ట వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు

- వైభవంగా తిరుపతి గంగమ్మ విశ్వరూప దర్శనం.
- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు.
- అర్ధరాత్రి అమ్మవారి జలవాసంతో ముగిసిన జాతర.






**కుప్పం,మే 20 (జనసంఘర్షణ):**
చిత్తూరు జిల్లా కుప్పంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా అమ్మవారి సేవలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దంపతులు పాల్గొన్నారు. బుధవారం దేవాలయంలో అమ్మవారి విశ్వరూప దర్శన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రత్యేక హెలిక్యాప్టర్లో కుప్పం చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి లు దేవాలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ పూజారులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ముఖ్యమంత్రి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ముఖ్యమంత్రి దంపతులకు ప్రసాదం అందజేశారు. భక్తులకు నమస్కారం చేసుకుంటూ వెనుతిరిగారు. బుధవారం అమ్మవారి విశ్వరూప దర్శనంతో జాతర ముగిసింది. అర్ధరాత్రి అమ్మవారి జలవాసం నిర్వహించారు. ఈ కార్యక్రమా లలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పూజారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నాయకులు మునిరత్నం, సురేష్, చైర్మన్ రవి పాలకవర్గ సభ్యులు, నాయకులు కన్నన్, ఉమాపతి, దాము,వేణు,శ్యామ్, పి.ఎస్. సతీష్, సుబ్రమణి, పలువురు నేతలు పాల్గొన్నారు.

# రాజీలేని పోరాట యోధుడు డాక్టర్ శివాజీరావు

- నేడు కోటలో 15వ వర్ధంతి సభ


**కోట మే 20(జనసంఘర్షణ):.**
ఆయన వృత్తిరీత్యా వైద్యుడు. ప్రవృత్తి సమాజాన్ని మేల్కొల్పడం. నిబద్ధత కలిగిన మార్క్సిస్టా, వైద్యునిగా, సామాజిక కార్యకర్తగా శివాజీరావు జీవితం ఆదర్శనీయం. మనుషులకే కాదు సమాజానికి పట్టిన జబ్బుకు వైద్యం అందించడంతో పాటు వందలాది మంది పేద విద్యార్థులను చదివించారు. సమాజానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడి 15 వర్ధంతిని గురువారం కోట పట్టణంలో జరపనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాజీరావు గురించి ఈ ప్రత్యేక కథనం. తండ్రిబాటలోనేప్రజా వైద్యుడిగా, పేదలకు అండగా జిల్లాలో పేరుగాంచిన శివాజీరావు 1939లో జన్మించారు. ఈయన తండ్రి ధనిశెట్టి శ్రీరాములు ఉమ్మడి కమ్యూ నిస్టు పార్టీ నాయకుడు. గుంటూరు డివిజన్లో పెత్తందారుల పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. డివిజన్లోని కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుల్లో ఈయన కూడా ఒకరు. బాల్యం మార్క్సిస్టు భావజాలానికి ఆకర్షితుడై కొండపల్లి సీతారామయ్య స్థాపించిన పీపుల్స్ వార్ గ్రూప్ సానుభూతిపరు లుగా పలు కార్యక్రమాల్లో పాల్గొని జైలుపాలయ్యారు. 1970లో విప్లవ కవి శ్రీశ్రీతో 'విరసం' సభల కోసం రాష్ట్ర మంతటా పర్యటించారు. కోటలోని శివాజీరావు ఇంటికి శ్రీశ్రీ తరచూ వస్తుండేవారు. వీరితో కలిసి కోటలో సాహితీసభ నిర్వహించారు. అంతే కాకుండా త్రిపురనేని మధుసూదన్ రావు, కేవీ రమణారెడ్డి, భూమన్, గద్దర్ లకు శివాజీరావు సన్నిహితులు. కోట ప్రాంతంలో హేతువాద సంఘం ప్రారంభించి ఆ రోజుల్లో లవణం, వెనిగర్ల సుబ్బారావు, ఏటీ కోవర్ వంటి వారితో సభలు నిర్వహించారు. విప్లవ రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం, జనవిజ్ఞావేదిక వంటి ప్రజాసంఘాల్లో తుదిశ్వాస విడిచే వరకు సభ్యులుగా కొనసాగారాయన. 2011, మే 21న ఆయన మన మధ్య నుంచి శాశ్వతంగా వెళ్లిపోయారు.




ఉద్యోగాన్ని విడనాడి గ్రామాలకు తరలండి అని నక్సలైట్ల పిలుపుతో 1970లో తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లోని మారుమూల గ్రామా లకు సైకిల్పై వెళుతూ పదేళ్లపాటు నిరు పేదలకు ఉచిత వైద్యసేవలు అందించారు. కోటలో 1980లో ప్రముఖ పోరాటయోధుడు డాక్టర్ నార్మన్ బెతూన్ పేరు మీద వైద్యశాల స్థాపించి మరణించేంత వరకు 40 ఏళ్లపాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు పైసా ఆశించకుండా వైద్య సేవలు అందించారు. ఆయన మరణానంతరం కూడా ఆసుప త్రిని శివాజీరావు ఆశయాలకు అనుగుణంగా నేటికీకొనసాగిస్తున్నారు. దాతలకూ స్ఫూర్తిదాయకం. శివాజీరావు తన సంపాదనలో కొంత భాగాన్ని డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏటా ప్రతిభగల పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. అలా ఆయన్ను స్ఫూర్తిగా తీసు కుని కోట, వాకాడు తదితర మండలాల్లో ఎందరో దాతలు ముందుకొచ్చి వేలాది మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చెప్పించారు. అలాగే జిల్లాలో 50కు పైగా కులాంతర, మతాంతర వివాహాలు శివాజీరావు ఆధ్వర్యంలో జరిగాయి. సారా నిషేధ ఉద్యమంలోనూ ఆయన కీలకపాత్ర వహించారు. డివిజన్లోని ఎన్నో కార్మిక సంఘాలకు వ్యవస్థాపక, అధ్యక్ష, గౌరవ అధ్యక్షులుగా సేవలు అందించారు శివాజీరావు. కోట పట్టణంలో శివాజీరావు స్థాపించిన ప్రజావై ద్యశాలలో గురువారం ఉదయం సంతాప సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు సమావేశమై శివాజీకి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకోనున్నారు.

# గాలివానకు నేల వాలిన పంటలు

- ఆందోళనలో రైతులు



**రామకుప్పం మే 20 (జనసంఘర్షణ):**
మండల పరిధిలో గత రెండు రోజులుగా పడుతున్న వర్షం ఈదురు గాలులకు పంటలు నేల వాలిపోతున్నాయి దీంతో ఆరుగాలం శ్రవించి సాగు చేసిన పంటలు చేతికందక లక్షల్లో నష్టం వాటిల్లో ఉన్నట్లు రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా టమాటా బీన్స్ సొరకాయ కాకరకాయ బీరకాయ వంటి నిలువునా సాగు చేసే పంటలు గాలులకు నేలమట్టమవుతున్నాయి దీంతో కోతలోనున్న పంట చేతికందక తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు వాపోతున్నారు ఇటీవల టమాటకు ఓ మోస్తారు ధర పలకడంతో వాన గాలి రూపంలో పంట నష్టం వాటిల్లుతోంది అదేవిధంగా సొరకాయ బీన్స్ పంటలు పడిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు పేర్కొంటున్నారు ఇదిలా ఉండగా మామిడి కాయలు సైతం ఈదురు గాలులకు రాలిపోయినట్లు బాధితులు పేర్కొన్నారు ఏది ఏమైనా లక్షలు హెచ్చించి సాగుచేసిన పంటలు చేతికందే సమయంలో నోటికందగా నష్టం వాటిల్లుతున్నట్లు రైతులు వాపోయారు ఇదిలా ఉండగా పెద్ద కురబల్లపల్లి గ్రామానికి చెందిన రైతు నాగరాజు సాగుచేసిన మూడు ఎకరాల బీన్స్ పంట నేలమట్టం అయింది దీనితో సుమారు లక్షల్లో నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు సంబంధిత అధికారులు స్పందించి వివిధ పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు .

# కిషోరబాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**తవణంపల్లి, మె20 (జనసంఘర్షణ):**



మండలంలోని అరగొండ సచివాలయం లొ కిశోర బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ఈసందర్భంగా సూపర్వైజర్ నాగరత్నమ్మ మాట్లాడుతూ కిషోర.బాలికల విజ్ఞాల భవిష్యత్తు పైదృష్టి ఉంచుకొని మన ప్రభుత్వం వేసవిలో శిక్షణ తరగతులు నిర్వహించి ప్రతి శుక్రవారం మంగళవారంకార్యక్రమాలు జరుగుచున్నది ఇందులో భాగంగా బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గృహహింస, బాల్య వివాహాలు, పోక్సో చట్టం మున్నగ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

# పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా మస్జిద్ ముతవల్లిలతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన గవర్నమెంట్ సర్ ఖాజీ

**: కార్వేటినగరం మే 20 (జనసంఘర్షణ):**




పవిత్ర మైన పండుగ బక్రీద్ సందర్భంగా అన్ని మసీదు ముతవల్లిలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఏ విధంగా ఖుర్బానీ ఇవ్వాలి అదే విధంగా నమాజ్ చేయాలి, పిల్లల చదువుల కోసం గవర్నమెంట్ అందిస్తున్న తాలిమే హునర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది,పేద ముస్లిం సోదరుల కోసం గవర్నమెంట్ అందిస్తున్న పలు పథకాల గురించి చెప్పడం జరిగింది.. కార్యక్రమంలో అన్ని మసీదుల ముతవల్లిలు, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 104 కు అపూర్వ స్పందన



**తవణంపల్లి మె 20 (జనసంఘర్షణ):**
తవణంపల్లి మండలం ఎగుమత్యం హెల్త్ సబ్ సెంటర్ పరిధిలోని దిగుమత్యం గ్రామంలో 104 క్యాంపుకు అపూర్వ స్పందన లభించింది క్యాంపులో భాగంగా తవణంపల్లి వైద్యాధికారి కేశవనారాయణ గర్భవతులకు, బాలింతలకు, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు .

# ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి మిషన్ భగీరథ తాగునీటి చౌర్యం

**- సిసి రోడ్డు పనులకోసం ట్యాంకర్లతో తాగునీరు తరలింపు**

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు, పాలకవర్గం**

**- తాగునీరు అందక అల్లాడుతున్న జనం**

**మక్తల్ , మే 20**


ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటుచేసిన ఓవర్ హెడ్ ట్యాంకుల నుండి మిషన్ భగీరథ తాగునీటి చౌర్యం యదేచ్ఛగా కొనసాగుతుంది. కొంతమంది ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు తమ ట్యాంకర్ల ద్వారా నీటి చౌర్యానికి పట్టపగలే పాల్పడుతున్న ఇటు మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు పట్టించుకోవడం లేదు. దీంతో వేసవిలో తాగునీరు అందక జనం అల్లాడుతున్న సంఘటన నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో చోటుచేసుకుంది .10 ,15 రోజులుగా నీటిచౌర్యం జరుగుతున్నట్లు ఆలస్యంగా తెలిసింది .పట్టణంలోని 167 వ జాతీయ రహదారికి అనుకొని ఉన్న మున్సిపాలిటీకి చెందిన ఓవర్ హెడ్ ట్యాంకర్ నుండి ప్రైవేట్ ట్యాంకర్లు తాగునీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. ఏ మున్సిపాలిటీలోనైనా, ఏ గ్రామపంచాయతీలోనైనా వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నమైతే ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రైవేట్ బోర్ల నుండి నీటిని కొనుగోలు చేసి ఇంటింటికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే ఏర్పాటును అధికార యంత్రాంగం, పాలకవర్గాలు ఏర్పాటు చేస్తాయి. కానీ అందుకు భిన్నంగా మక్తల్ మున్సిపాలిటీలో ప్రజలు తాగునీరు అందక అల్లాడుతుంటే మిషన్ భగీరథ తాగునీటిని ప్రైవేటు వ్యక్తులు సీసీ రోడ్ల కోసం దోచుకు వెళ్లడం విశేషం.

**పై నుండి పంపులు బంద్ ఉన్నాయి అంటున్న నీరు వదిలే ఇంచార్జిలు....**

వారం రోజులైనా నీళ్లు రావడం లేదు ఎందుకు అని అడిగితే నీళ్లు వదిలి ఇన్చార్జులు పైనుండి పంపులు బంద్ ఉన్నాయి నీళ్లు రావట్లేదు వచ్చిన వెంబడి వదులుతాము అంటున్నారు. ఇంత దర్జాగా పట్టపగలు ప్రైవేట్ కాంట్రాక్టర్లు తాగునీటి సౌర్యం చేస్తుంటే నీళ్లు వదిలి ఇన్చార్జిలకు తెలియదా వాళ్ళకి ఏమైనా చేతివాటం ఉందా ? మున్సిపాలిలో ఇది ఏమీ అర్థం కావడం లేదు. ఒకవైపు కలెక్టర్ వేసవిలో తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు పాలకవర్గానికి ఎంతగా చెబుతున్నప్పటికీ వాళ్లు మాత్రం పెడచెవిన పెడుతూనే ఉన్నారు. నీళ్లు 24 గంటలు వదిలే వార్డులకే వదులుతున్నారు తప్ప మాకు చుక్కనీరు



రావడం లేదు ప్రభు అని ఎంత మొత్తుకున్నా పంపులు బంద్ ఉన్నాయి పైపు లీకేజ్ ఉన్నాయి కరెంటు లేదు ఇలా ఎన్నో సాకులు చెబుతున్నారు నీటిని వదిలే ఇన్చార్జి లు. ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్న తాగునీటిని సీసీ రోడ్ల కోసం ఉపయోగిస్తున్నట్లు నీటిని వదిలేకు తెలియదా . గత కొంతకాలంగా పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి చాలా సంతోషం. ఆ పనులను చేపడుతున్న కాంట్రాక్టర్లు ప్రైవేట్ బోర్ల నుండి నీటిని తెచ్చుకోవాల్సింది ఉండగా తాగునీటి కోసం ఉపయోగించే మున్సిపాలిటీకి చెందిన ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి మిషన్ భగీరథ తాగునీటిని దర్జాగా దోచుకెళుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు .దీంతో పట్టణంలోని పలు వార్డుల్లో తాగునీరు అందక జనం అల్లాడిపోతున్నారు .ఈ సంఘటన గత కొంతకాలంగా జరుగుతున్నప్పటికి ఇటు మునిసిపల్ అధికారులు సిబ్బందికి తెలియకుండా ఉంది అంటే నమ్మే పరిస్థితి కూడా లేదు. ట్యాంకర్ల ద్వారా నీటి చౌర్యానికి మున్సిపల్ సిబ్బంది కూడా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి .ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ సిసి రోడ్ల కోసమే కదా అని ఊరుకున్నట్లు తెలుస్తోంది .సిసి రోడ్లకు బోరు నీటిని ఉపయోగించాల్సింది పోయి మిషన్ భగీరథ తాగునీటిని దోచుకు వెళ్లడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .మూడు నాలుగు ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకెళు తున్నట్లు స్థానికులు తెలిపారు .పట్టపగలే ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి నీటిచౌర్యం జరుగుతున్న కూడా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో




అధికారులు మున్సిపల్ పాలకవర్గం ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటన పలువురిని ఆందోళనకు గురిచేస్తుంది. ఎంత ధైర్యం ఉంటే ప్రజల కోసం ఉపయోగించాల్సిన మిషన్ భగీరథ నీటిని ట్యాంకర్లతో సిసి రోడ్ల కోసం తరలిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు .ఇంత దౌర్జన్యం ఎన్నడూ చూడలేదని ఎక్కడ వినలేదని అంటున్నారు .ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకవర్గ సభ్యులు స్పందించి మిషన్ భగీరథ తాగునీటి చౌర్యాన్ని అరికట్టాలని గత కొంకాలంగా నీటి చౌర్యానికి పాల్పడ్డా వాటర్ ట్యాంకర్లపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**

**నారాయణపేట, మే 20**

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ధన్యులు అని, వాళ్లను పెంచడం గొప్ప విషయం అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ( అలింకో), విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరు కాగా, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ వో రషీద్, సెక్టొరియల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, ఏం ఈ వో బాలాజీ, మధ్యాహ్న భోజన సమన్వయ కర్త యాదయ్య శెట్టి, అలిమ్ కో ప్రతినిధులు రోహిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పూజ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన దివ్యంగ పిల్లలకు, వారి తల్లిదండ్రులు, అతిథులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల చదువు, ఎదుగుదల ఎక్కడా అగవద్దన్నారు. ప్రభుత్వం మీ కోసం ఉందని దివ్యాంగులకు ఆమె భరోసా ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పరంగా



తాము ముందు ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ.. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పది ఫలితాలలో దివ్యంగ విద్యార్థి 416 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలోని భవిత సెంటర్ తో పాటు 11 నాన్ భవిత సెంటర్ల ను ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు 4 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**సెక్టోరియల్ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ..**

భారత ప్రభుత్వం దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తోందనీ, గతేడాది ఆగస్టు లో అలింకో సంస్థ శిబిరం నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల 95 మంది విద్యార్థులకు 103 పరికరాలు పంపించినట్లు తెలిపారు. దివ్యాంగులకు చదువు లో అనేక రకాల ప్రాధాన్యత ఇస్తోందనీ, పదో తరగతి పరీక్షలలో వారికి రెండు పరీక్షలు మినహాయించిందని, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షలను 23 మంది దివ్యంగా విద్యార్థులు రాశారని, అందరూ పాస్ అయ్యారనీ, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. 23 మంది లో ఒక విద్యార్థి అత్యధికంగా 416 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పది తర్వాత దివ్యంగా విద్యార్థులు ఓపెన్ ఇంటర్ చదువుకోవచ్చని తెలిపారు. అనంతరం కలెక్టర్ పుర, మార్కెట్ చైర్మన్ లతో కలిసి దివ్యంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేశారు.

## దివ్యాంగులకు త్రి చక్ర వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రామగుండం,మే 20**

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోటరైజ్డ్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 20 మంది లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఉచిత వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి,వారి స్వావలంబనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ

గురువారం
21 మే 2026

# దేశవ్యాప్తంగా ఆన్లైన్ ఔషధాల అమ్మకాల నిషేధించాలి

**- కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొండ విజయ్ కుమార్**



**మక్తల్ , మే 20**

మన సమాజంలో ఔషధాలు ప్రాణాలను కాపాడే సాధనాలు కానీ అవే సరైన నియంత్రణ లేకుండా విక్రయించబడితే ప్రాణాలకు ప్రమాదమవుతాయి ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా మందుల విక్రయం వేగంగా పెరుగుతోంది దీనివల్ల కొంత సౌలభ్యం ఉన్నా, అనేక ప్రమాదాలు కూడా ఉన్నాయని వెంటనే ఆన్లైన్ ఔషధాలు అమ్మకాలను నిలిపివేయాలని కెమిస్ట్ అండ్ డ్రగ్గోస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొండ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.ముఖ్యంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు సులభంగా అందుబాటులోకి రావడం చాలా ప్రమాదకరమని అన్నారు. నకిలీ మందులు, గడువు ముగిసిన మందులు, అధిక మోతాదులో మందుల వినియోగం వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీస్ అసోసియేషన్ పిలుపుమేరకు బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో మెడికల్ షాప్ లను స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఉన్న అనంతరం స్థానిక రోడ్డు భవనంల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతలో అవగాహన లేకపోవడం వల్ల ఆరోగ్య నష్టం ఎక్కువగా జరుగుతోందన్నారు.ఇంకా అత్యంత ఆందోళన కలిగించే విషయం నశికారక మందుల వినియోగం కొన్ని మందులు మొదట నొప్పి తగ్గించే ఔషధాలుగా వాడినా, తర్వాత అవే వ్యసనంగా మారుతున్నాయన్నారు. యువత మానసిక ఒత్తిడి, స్నేహితుల ప్రభావం, ఆసక్తి కారణంగా ఈ మత్తు మందులకు బానిసలవుతున్నారు.నశికారక మందులు మనిషి ఆరోగ్యాన్ని మాత్రమే కాదు --- కుటుంబాన్ని, భవిష్యత్తును, సమాజాన్ని కూడా నాశనం చేస్తాయని అన్నారు. చదువు దెబ్బతింటుంది, నేరాలు పెరుగుతాయి, మానసిక ఆరోగ్యం క్షీణిస్తుంది. చివరకు వ్యక్తి జీవితం చీకటిలోకి వెళ్లిపోతుందన్నారు.అందుకే ప్రభుత్వం ఆన్లైన్ ఔషధాల అమ్మకాలపై కఠిన నియంత్రణలు తీసుకురావడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి మందు లైసెన్స్ ఉన్న ఫార్మసీల ద్వారా మాత్రమే విక్రయించాలని ఆవిధంగా ప్రభుత్వాలు చర్యలకు తీసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ సలహా లేకుండా మందులు కొనరాదన్నారు. ముఖ్యంగా యువతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.మనమందరం కలిసి మందు ఆరోగ్యానికి --- మత్తుకు కాదు అనే సందేశాన్ని సమాజానికి చేరవేయాల్సిన భాద్యత నేడు ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందన్నారు. సమాజంలో మనుషుల జీవితాలను దెబ్బతీస్తున్న ఆన్లైన్ ఔషధ విగ్రహాలను తక్షణమే రద్దు చేయాలని కొండ విజయకుమార్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని అందుకనే దేశవ్యాప్తంగా ఒకరోజు స్వచ్ఛంద బందు పాటిస్తున్నామని అన్నారు. తమ మెడికల్ షాపుల బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు .ఈ విలేఖరుల సమావేశంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గోస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాజా మైనొద్దీన్, మక్తల్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సుధాకర్, ఉమాకాంత్ ,తాళంపల్లి అశోక్ కుమార్,వట్టం నాగేందర్, అగ్లార్ అశోక్ , కొత్తపల్లి రవికుమార్, మాగనూరు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న మెడికల్ దుకాణాల బంద్!

**:- ఖనిలో మెడికల్ షాప్ ల బంద్ విజయవంతం**

**రామగుండం,మే 20 :-**

ఆన్లైన్ లో ఫార్మసీల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఫార్మసీ వ్యాపార రంగాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణాల బంద్ కొనసాగుతుంది.ఈ బంద్ ప్రభావం పెద్దపల్లి జిల్లాలో సుమారు 650 కి పైగా గోదావరిఖనిలో 200 పైగా మెడికల్ షాప్ లు మూతపడ్డాయి.ఈ సందర్భంగా బుధవారం పెద్దపల్లి జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కజాంపురం రాజేందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని మెడికల్ షాప్ ల నిర్వాహకులు నిరసన వ్యక్తం చేస్తూ భారీగా ర్యాలీ చేపట్టారు.ఆన్లైన్ మందుల అమ్మకాల వల్ల మెడికల్ షాపుల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని,దీనిపై ఆధారపడిన కోట్లాది మంది జీవనోపాధి ప్రమాదంలో పడిందని పెద్దపల్లి జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కజాంపురం రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో పాటు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో ఫిజికల్ వెరిఫికేషన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు.కొందరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ ప్రిస్క్రిప్షన్లతో యాంటీ బయాటిక్స్,మత్తు కలిగించే మందులను సులభంగా పొందుతున్నారని,ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పని



పేర్కొన్నారు.కార్పొరేట్ ఆన్లైన్ సంస్థలు మందులపై భారీగా డిస్కౌంట్లు ఇస్తూ మార్కెట్ను శాసిస్తున్నాయని,దీనివల్ల గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని చిన్న మెడికల్ షాపుల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కోవిడ్-19 సమయంలో మందుల హోమ్ డెలివరీ కోసం కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా తెచ్చిన అత్యవసర నోటిఫికేషన్లను (GSR 220(E), GSR 817(E)) ఇప్పటికీ కొనసాగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఆ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి పోలు సతీష్, పట్టణ కోశాధికారి పిట్టల శ్రీనివాస్ సీనియర్ సభ్యులు ఎన్. కరుణాకర్ రెడ్డి,విష్ణుమూర్తి, కోటగిరి వాసు,సంతోష్,అశోక్,మార్గాచారి,రాజేందర్,సత్యనారాయణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల అందజేత

**నారాయణపేట, మే 20**



జిల్లాలో పని చేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు 2026 - 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడత అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ సిహెచ్ ప్రియాంక బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, మీడియా జిల్లా ప్రతినిధులు, డీపీ ఆర్వో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎం ఏ రషీద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, కే.భీమ్ సేన్ రావు,శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ, మధుకర్, తకి ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**రామగుండం,మే 20 :-**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రామగుం డం నియోజకవర్గం గోదావరిఖనిలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టియువి) రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ నూతి తిరుపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశమునకు ముఖ్యఅ తిథిగా హాజరైన రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారుల ఆశలు, ఆశయాలు నెరవేరే రోజులు దగ్గరలోనే ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కోసం వేసిన కమిటీలోని ఇద్దరు ముఖ్య నాయకులు తెలంగాణ ఉద్యమకారులు,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,అలాగే ఉద్యమకారుడు,ఎమ్మెల్సీ కోదండ రాం ని కలిసి అన్ని విషయాలను చర్చించడం జరిగింది. వారితో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ,వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ కూలంకషంగా చర్చించారు.వారు త్వరలోనే రాష్ట్ర పర్యటనలు చేస్తామని,నిజమైన ఉద్యమకా రులను గుర్తించి,జైలు కేసులైన ఎఫ్ఐఆర్ నమోదు అయి ,జైలు శిక్ష అనుభవించిన వారితోపాటు, ఎఫ్ఐఆర్ కేసులైన వారిని,1969 ఉద్యమకారులను మరియు 2001 నుంచి 2014 వరకు నిజమైన ఉద్యమకారులు, ఎవరైతే ఉద్యమంలో పాల్గొన్న ఫొటోస్ మరియు పేపర్ కటింగ్స్ ఉంటాయో వారిని కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సులోచన రావు,రాష్ట్ర కన్వీనర్ కళావతి, రాష్ట్ర కో కన్వీనర్ తోడేటి స్వరూప,కోడిపుంజుల జ్యోతి, చిలక శంకర్,అల్లి శంకర్, వీరాలాల్,ఉల్లాల మల్లేశం,పులి రాకేష్,అనిత,చౌదరి, సంపంగి, కనకలక్ష్మి,పైడిపల్లి రమేష్, విజయ్ గౌడ్,ప్రసాద్ గౌడ్,శంకర్, రాధా తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**:- డాగ్ స్క్వాడ్తో కలిసి ప్రత్యేక చెకింగ్ నిర్వహించిన పోలీసులు**



**రామగుండం,మే 20 :-**



రామగుండం పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియం త్రణలో భాగంగా రామగుండం సీఐ కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం,స్మోకింగ్ జోన్లు,పాన్ షాపులు మరియు ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల ను పరిశీలించడంతో పాటు అక్కడి పరిస్థితులను పోలీసులు తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలతో మాట్లాడి ఈ చెకింగ్ నిర్వహించడానికి గల కారణాలను వివరించారు.ప్రజల భద్రత కోసం,నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా,ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co